



# ఆయన రాకడను గూర్చిన వాగ్దాన మేమాయెను?

**జీవమార్గము**







- అద్వితీయ దేవుని గూర్చిన సత్యము...
- దేవుని రాజ్యము గూర్చిన వివరణలు...
- ప్రభువైన యేసుక్రీస్తు గూర్చిన సరైన అవగాహన...
- పరిశుద్ధాత్మ గూర్చిన వాస్తవం...

ఇలాంటి మరెన్నో అంశాలను సంపూర్ణంగా అందించగలము.

**గమనిక:** ఆసక్తి గలవారు ప్రతి రోజూ కాన్ఫరెన్స్ కాల్ ద్వారా జరిగే బైబిల్ తరగతికి వచ్చి, మీ సందేహాలను నివృత్తి చేసుకొనగలరు...

**సమయం:** 9 PM - 10:30 PM

**సంప్రదించవలసిన ఫోన్ నంబర్స్:**

| | | |
|---|---|---|
| 81422 45332 | 90927 74471 | 96180 26296 |
| 90000 20107 | 91820 35239 | 83091 68329 |
| 79818 71811 | 95339 93471 | 98485 57705 |

Follow us on :

# <u>ముందుమాట</u>

ప్రభువు రాకడను గూర్చిన అవగాహన పొందుటకు ఈ పుస్తకము
ద్వారా మమ్మును నడిపించిన
దేవునికి కృతజ్ఞతలు.
ప్రభువు రాకడను గూర్చి ఎన్నో అపోహలు,అపార్థాలు నేటి
క్రైస్తవ్యంలో చోటుచేసుకున్నాయి.
దాని మూలంగా సరైన నిరీక్షణ లేకపోవుట బాధాకరం.
ఇట్టి పరిస్థితుల మధ్య సత్యవాక్యాన్ని సరిగా విభజించుటకు దేవుడు
మాకు అనుగ్రహించిన తన కృపను బట్టి, జ్ఞానమును బట్టి ఎంతో
సంతోషిస్తూ  ఈ పుస్తకం ద్వారా దేవుడు మిమ్మును సరైన నిరీక్షణ
వైపుగా నడిపించాలని , ప్రభువు రాకడను గూర్చి మంచి అవగాహన
సంపాదించుకొనుటకు మేము చేసిన ఈ చిన్ని ప్రయత్నమే
“**<u>ఆయన రాకడను గూర్చిన వాగ్ధానమేమాయెను??</u>**”
ఈ పుస్తకం పొందుకున్న ఏ ఒక్కరూ కూడా దీనిని నిర్లక్ష్యపెట్టకుండా
ఇందులో పొందుపరచబడిన ప్రతి మాటను జాగ్రత్తగా పరిశీలించి
సత్యాన్ని చేపట్టాలని ఆకాంక్షిస్తూ మరియు అట్టి కృపను దేవుడు
మనకు అనుగ్రహించాలని ఆశిస్తూ---



**ప్రభువునందు మీ ఆత్మీయ సహోదరులు**

# పట్టిక


| అంశము | | పేజి |
|---|---|---|
| 1. | రాకడను గూర్చిన వాగ్దానము | (1-2) |
| 2. | ప్రభువు మాటలలో ఆయన రాకడను గూర్చి | (3-4) |
| 3. | దేవుడు-యేసుక్రీస్తు వారిని ఎందుకొరకు పరలోకము నుండి తిరిగి భూమికి పంపించనైయున్నాడు? | (5-6) |
| 4. | యేసుక్రీస్తు వారి ఆగమనం-విశ్వాసుల సమకూర్పు | (7-8) |
| 5. | మృతుల పునరుత్థానం | (9-10) |
| 6. | రాజ్యస్థాపన మరియు తీర్పు | (11-13) |
| 7. | సూచనలు | (14-15) |
| 8. | ఆలస్యమెందుకు?? | (16-17) |
| 9. | అపార్థాలు | (18-21) |
| 10. | ముగింపు | (22-24) |

# 1.రాకడను గూర్చిన వాగ్దానము

"రాకడ" అనేది ఒక వాగ్దానము అని పేతురు గారు ప్రస్తావించడం జరిగింది.
(2 పేతురు 3:2).

1.అసలు వాగ్దానము అంటే ఏమిటి?

2.రాకడ - వాగ్దానము అని దేనిని బట్టి మాట్లాడుతున్నారు?

వాగ్దానము అనగా వాక్కు(మాట) యొక్క దానము.

దేవుడు తన వాగ్దానాలను నెరవేర్చడంలో విశ్వసనీయుడని, ఆయన యొక్క మాటలు తప్పకుండా నెరవేరుతాయనే విషయాన్ని స్పష్టం చేస్తుంది.
సంఖ్యాకాండము 23:19, యెషయా 55 :10

దేవుడు తన ప్రజలతో చేసిన అన్ని వాగ్దానాలను నెరవేర్చగల శక్తివంతుడని క్రింద మాటలు తెలియజేస్తునాయి.
యెహోషువ 21:45, 1 రాజులు 8:56

దేవుడు అబ్రాహాముకు చేసిన వాగ్దానాన్ని నెరవేర్చి, తాను నమ్మదగినవాడినని తెలియపరుచుచున్నాడు.
హెబ్రీయులకు 10 :23, 6:13-14, రోమీయులకు 4:20-21

2 కొరింథీయులకు 1:20
"దేవుని వాగ్దానములు ఎన్నియైనను" అన్నియు "క్రీస్తునందు అవునన్నట్టుగానే యున్నవి" గనుక మనద్వారా దేవునికి మహిమ కలుగుటకై అవి ఆయనవలన నిశ్చయములై యున్నవి.

**దేవుడు చేసిన అన్ని వాగ్దానాలు యేసు క్రీస్తు ద్వారా నెరవేరుతున్నాయని, ఏది కూడా తప్పిపోదు అని అర్థం అవుతుంది.**

**యేసుక్రీస్తు ప్రభువును గూర్చిన వాగ్దానములు :-**

- స్త్రీ సంతానము: ఆది 3 :-15, గలతీ 4 :- 4
- అబ్రాహాము సంతానము: ఆది 12:3, అపొ. కార్య 3:25-26, గలతీ 3:16
- దావీదు సంతానము :- 2సమూ 7:-12, లూకా 1:-29-32, 2తిమో 2:-8
- ఆయన గోత్రమును గూర్చి :- (యూదా )
  ఆదికాండము 49:9-10
  ప్రకటన గ్రంథం 5:5
  హెబ్రీయులకు 7:14
- ఆయన జన్మ స్థలము గూర్చి :- (బేత్లెహేము)
  మీకా 5:2
  మత్తయి 2:5

- దేవుని ఆత్మ ఆయన మీద నిలిచివుండుటను గూర్చి :-
  యెషయా 61:1 లూకా 4:17-19

- ముప్పది వెండి నాణెములకు అప్పగించబడుట గూర్చి :-
  జెకర్యా 11 : 12-13 మత్తయి 26: 15

- అనుభవింపబోవు బాధను గూర్చి :-
  యెషయా 53 : 4-7 మత్తయి 26: 62 -63

- నియమింపబడిన సమాధిని గూర్చి :-
  యెషయా 53 : 9 మత్తయి 27: 57-6౦

- ఆయన పునరుత్థానమును గూర్చి:-
  కీర్తనలు 16 :10 అపో. కార్యములు 2:31

- ఆయన ఆరోహణమును గూర్చి (తండ్రి కుడి పార్శ్వమునకు ) :-
  దానియేలు 7:13 కీర్తనల గ్రంథము 68:18
  కీర్తనల గ్రంథము 110 :1 అపో. కార్యములు 1:9

కీర్తనల గ్రంథము 110 :1
ప్రభువు నా ప్రభువుతో సెలవిచ్చినవాక్కు నేను నీ శత్రువులను నీ పాదములకు పీఠముగా “చేయువరకు” నా కుడి పార్శ్వమున కూర్చుండుము.

**ప్రశ్న :- తండ్రి కుడి పార్శ్వమునకు చేర్చబడిన ఆయన “ఎంతవరకు” అక్కడ ఉంటాడు?**

జవాబు. తన శత్రువులను తన పాదములకు పీఠముగా “చేయువరకు” యేసుక్రీస్తు ప్రభువుకి అక్కడ ఉండే సమయం ఇవ్వబడింది. ఆ తర్వాత ఆయన తిరిగి భూలోకమునకు వస్తాడు అని దేవుడు ప్రమాణ పూర్వకముగా మాట యిచ్చియున్నాడు, ఆయన మాట తప్పనివాడు.
(కీర్తనలు 110:1-7, హెబ్రీ 1:13 ,10: 13)

పైన ఉన్న ప్రవచనాలను(వాగ్దానములు) బట్టి ప్రభువైన యేసుక్రీస్తు కూడా తాను చనిపోయి తిరిగి లేచి దూర దేశము వెళ్లి రావలెనని, ఆయనతో పాటు సమస్త దూతలును కలిసి వచ్చినప్పుడు ఆయన సింహాసనాసీనుడు అవ్వబోతున్నాడని అనేక మార్లు మాట్లాడడం, దీనిని బట్టి అపోస్తులులు కూడా ఆయన రాకడను ఒక వాగ్దానముగా మాట్లాడడం జరిగింది .
(లూకా 19: 12, మత్తయి 16:27, 25:31)

## 2.ప్రభువు మాటలలో ఆయన రాకడను గూర్చి :-

యేసుక్రీస్తు ప్రభువు తన రెండవ రాకడ గురించి అనేక సందర్భాలలో చెప్పారు. ఆయన ఈ విషయాన్ని గాఢంగా ప్రకటించి, తన అనుచరులను సిద్ధంగా ఉండమని సూచించారు.

1 . మనుష్యకుమారుడు సర్వశక్తిమంతుని కుడిపార్శ్వమున కూర్చుండుటయు, "ఆకాశమేఘారూఢుడై వచ్చుటయు" చూచెదరు.

మార్కు 14:62, మత్తయి 26:64, లూకా 21:27

2. నేనుండు స్థలములో మీరును ఉండులాగున "మరల వచ్చి" నాయొద్ద నుండుటకు మిమ్మును తీసికొని పోవుదును.

యోహాను 14 : 3,18,28

3. మనుష్యకుమారుడు తన తండ్రి మహిమ గలవాడై "తన దూతలతో కూడ రాబోవుచున్నాడు".

మత్తయి 16:27, 25:31

4. నన్ను గూర్చియు నా మాటలను గూర్చియు సిగ్గుపడువాడెవడో వాని గూర్చి మనుష్యకుమారుడు, తనకును తన తండ్రికిని పరిశుద్ధ దూతలకును కలిగియున్న మహిమతో "వచ్చునప్పుడు" సిగ్గుపడును.

లూకా 9:26, మార్కు 8:38

### ఉపమానాలు :-

1. రాజ కుమారుడొక రాజ్యము సంపాదించుకొని "మరల రావలెనని" దూరదేశమునకు ప్రయాణమై వెళ్ళుట.

లూకా 19:11-27, మత్తయి 25:14-31

రాజ కుమారుడు - యేసుక్రీస్తు  దూరదేశము - పరలోకము

- యేసుక్రీస్తు తిరిగి వచ్చే వరకు తన దాసులు నమ్మకంగా పని చేస్తూ ఆయన కొరకు కనిపెట్టుకొని ఉండవలెనని ఈ ఉపమానం మనకు బోధ చేస్తుంది.

2. పెండ్లి కుమారుని ఎదుర్కొనుటకు బయలుదేరిన పదిమంది కన్యకలు.

మత్తయి 25:1-13

పెండ్లి కుమారుడు - యేసుక్రీస్తు కన్యకలు- పరిశుద్ధులు

➤ యేసుక్రీస్తు ప్రభువు తిరిగి వచ్చే వరకు విశ్వాసంతో ఓపిక కలిగి వుండాలి అని ఈ ఉపమానం మనకు బోధ చేస్తుంది.

3. రాజు, మేకలలోనుండి గొఱ్ఱెలను వేరుపరచుట.

మత్తయి 25:31-46

రాజు- యేసుక్రీస్తు
గొఱ్ఱెలు - ఆశీర్వదింపబడినవారు
మేకలు - శపింపబడినవారు

➤ యేసుక్రీస్తు ప్రభువు తిరిగి వచ్చే వరకు ఆయనకు కలిగిన మనసు కలిగి జీవిస్తూ వుండాలి అని ఈ ఉపమానం మనకు బోధ చేస్తుంది.

# 3.దేవుడు-యేసుక్రీస్తు వారిని ఎందుకొరకు పరలోకము నుండి తిరిగి భూమికి పంపించనైయున్నాడు?

దేవుడు-విశ్వాసులైన తన పిల్లలకు విశ్రాంతిని అనుగ్రహించుటకు యేసుక్రీస్తు వారిని పరలోకము నుండి తిరిగి భూమికి పంపించనైయున్నాడు.

దేవుడు తన ప్రజలకు విశ్రాంతిని ఇస్తానని వాగ్దానం చేశారు. ఆ వాగ్దానము ఇంకనూ నిలిచియున్నది విశ్వాసులమైన మనము ఆ విశ్రాంతిలోనికి ప్రవేశించెదము.

హెబ్రీయులకు 4:1

ఆయనయొక్క విశ్రాంతిలో ప్రవేశించుదుమను వాగ్దానము ఇంక నిలిచియుండగా, మీలో ఎవడైనను ఒకవేళ ఆ వాగ్దానము పొందకుండ తప్పిపోవునేమో అని భయము కలిగియుందము.

హెబ్రీయులకు 4:9-10

"కాబట్టి దేవుని ప్రజలకు విశ్రాంతి నిలిచియున్నది."

ఎందుకనగా దేవుడు తన కార్యములను ముగించి విశ్రమించిన ప్రకారము, ఆయనయొక్క విశ్రాంతిలో ప్రవేశించినవాడు కూడ తన కార్యములను ముగించి విశ్రమించును.

దేవుడు వాగ్దానము చేసిన విశ్రాంతిని గూర్చిన నెరవేర్పును, మన ప్రభువైన యేసు క్రీస్తును పరలోకము నుండి భూమికి పంపినప్పుడు ఈ విశ్రాంతిని అనుగ్రహించును.

2 థెస్సలొనీకయులకు 1:6

ప్రభువైన యేసు తన ప్రభావమును కనుపరచు దూతలతోకూడ పరలోకమునుండి అగ్నిజ్వాలలలో ప్రత్యక్షమై, దేవుని నెరుగనివారికిని, మన ప్రభువైన యేసు సువార్తకు లోబడని వారికిని ప్రతి దండన చేయునప్పుడు మిమ్మును శ్రమపరచు వారికి శ్రమయు, శ్రమపొందుచున్న మీకు మాతోకూడ "విశ్రాంతియు అనుగ్రహించుట" దేవునికి న్యాయమే.

➡ పేతురు గారు తన సహోదరులైన ఇశ్రాయేలీయులకు సువార్తను ప్రకటిస్తూ: ప్రభువు సముఖమునుండి విశ్రాంతి కాలములు వస్తాయని, వాటిని అనుగ్రహించుటకు దేవుడు యేసుక్రీస్తును పంపుతాడని, కుదురుబాటు కాలములవరకు యేసుక్రీస్తు పరలోకములో ఉండాలని, ప్రవక్తల మాటలను వారికి జ్ఞాపకము చేశారు.

అపొస్తలుల కార్యములు 3:19-21
ప్రభువు సముఖము నుండి విశ్రాంతికాలములు వచ్చునట్లును,
మీకొరకు నియమించిన "క్రీస్తుయేసును ఆయన పంపునట్లును" మీ పాపములు
తుడిచివేయబడు నిమిత్తమును మారుమనస్సు నొంది తిరుగుడి.
అన్నిటికి కుదురుబాటు కాలములు వచ్చునని దేవుడు ఆదినుండి తన పరిశుద్ధ
ప్రవక్తలనోట పలికించెను. "అంతవరకు" యేసు పరలోక నివాసియై
యుండుట ఆవశ్యకము.

➡ దేవుడు విశ్రాంతిని గూర్చిన వాగ్దానమును నెరవేర్చుకొనుటకు యేసుక్రీస్తును ఈ భూమికి తిరిగి పంపనైయున్నాడు.

➡ మారుమనస్సు నొంది విశ్వాసమందు నిలిచియున్నవారు ఆ విశ్రాంతిలోనికి ప్రవేశిస్తారు.

హెబ్రీయులకు 4:11
కాబట్టి అవిధేయత వలన వారు పడిపోయినట్లుగా మనలో ఎవడును పడిపోకుండ
ఆ విశ్రాంతిలో ప్రవేశించుటకు జాగ్రత్త పడుదము.

# <u>4.యేసుక్రీస్తు వారి ఆగమనం-విశ్వాసుల సమకూర్పు</u>

▶యేసు ప్రభువు ఎక్కడికి వస్తాడో అక్కడికి తాను ఏర్పరుచుకొనినవారిని సమకూరుస్తాడు.

▶దేవదూతలు ప్రభువు యొక్క అనుచరులను మేఘములమీద యేసు ప్రభువు నొద్దకు సమకూరుస్తారు.

మత్తయి 24:31
మరియు ఆయన గొప్ప బూరతో తన దూతలను పంపును. వారు ఆకాశముయొక్క ఈ చివరనుండి ఆ చివరవరకు నలుదిక్కులనుండి "<u>ఆయన ఏర్పరచుకొనినవారిని పోగుచేతురు".</u>

1 థెస్సలొనీకయులకు 4:16-17
ఆర్భాటముతోను, ప్రధానదూత శబ్దముతోను,దేవుని బూరతోను పరలోకమునుండి ప్రభువు దిగివచ్చును; క్రీస్తునందుండి మృతులైనవారు మొదట లేతురు.
ఆ మీదట సజీవులమై నిలిచి యుండు మనము వారితోకూడ ఏకముగా "<u>ప్రభువును ఎదుర్కొనుటకు"</u> ఆకాశమండలమునకు మేఘములమీద కొనిపోబడుదుము.
కాగా మనము సదాకాలము "<u>ప్రభువుతోకూడ ఉందుము".</u>

మత్తయి 24:28
పీనుగు ఎక్కడ ఉన్నదో అక్కడ గద్దలు పోగవును.

▶ దేవుడు యేసు క్రీస్తును భూలోకమునకు పంపనైయున్నాడని వాక్యం తెలియజేస్తుంది.

హెబ్రీయులకు 1:6
మరియు ఆయన <u>భూలోకమునకు ఆదిసంభూతుని మరల రప్పించినప్పుడు</u> దేవుని దూతలందరు ఆయనకు నమస్కారము చేయవలెనని చెప్పుచున్నాడు.

▶ అనేకులు యేసుక్రీస్తు వారు మధ్యాకాశముకి వచ్చి విశ్వాసులను సేకరించి పరలోకము తీసుకెళ్తాడని ఎదురు చూస్తున్నారు.

▶ ఐతే వాక్యము నందు యేసుక్రీస్తు వారు తిరిగి పరలోకము వెళ్తాడని ఎక్కడ కూడా చెప్పలేదు.

▶ యేసుక్రీస్తు వారు తిరిగి వచ్చినప్పుడు తన తండ్రియైన దావీదు సింహాసనమును పునఃస్తితి స్థాపన చేయాలి.యేసుప్రభువు మరియు తన శిష్యులు కలిసి ఏలుబడి చేస్తారు.

మత్తయి 19:28

యేసు వారితో ఇట్లనెను (ప్రపంచ) పునర్జననమందు మనుష్యకుమారుడు తన "మహిమగల సింహాసనముమీద ఆసీనుడైయుండునపుడు" నన్ను వెంబడించిన "మీరును" పండ్రెండు సింహాసనములమీద ఆసీనులై ఇశ్రాయేలు పండ్రెండు గోత్రములవారికి తీర్పుతీర్చుదురు.

▶ యెరూషలేము మహారాజు పట్టణమని యేసుక్రీస్తు ప్రభువు ప్రకటించారు.

మత్తయి 5:35

భూమి తోడన వద్దు, అది ఆయన పాదపీఠము, "యెరూషలేము" తోడనవద్దు; అది "మహారాజు పట్టణము".

కీర్తనలు 48:2

ఉత్తరదిక్కున మహారాజు పట్టణమైన సీయోను పర్వతము రమ్యమైన యెత్తుగల చోట నుంచబడి సర్వభూమికి సంతోషకరముగా నున్నది.

యిర్మీయా 33:15-16

ఆ దినములలో ఆ కాలమందే నేను దావీదునకు నీతిచిగురును మొలిపించెదను; అతడు భూమిమీద నీతి న్యాయములను అనుసరించి జరిగించును.ఆ దినములలో యూదావారు రక్షింపబడుదురు. యెరూషలేము నివాసులు సురక్షితముగా నివసింతురు, "యెహోవాయే మనకు నీతియని యెరూషలేమునకు పేరుపెట్టబడును".

# 5.మృతుల పునరుత్థానం

➤ ఇశ్రాయేలు పండ్రెండు గోత్రముల వారు ఎడతెగక దివారాత్రులు దేవుని సేవించుచు మృతుల పునరుత్థానం అనే వాగ్దానము పొందుదుమని నిరీక్షిస్తున్నారు. దేవుడు-క్రీస్తును ప్రథమ ఫలముగా మృతులలోనుండి లేపడము వలన దానికి ఎక్కువ ఆధారము కలుగజేశాడు.

అపొస్తలుల కార్యములు 26:7-8

మన పండ్రెండు గోత్రములవారు ఎడతెగక దివారాత్రులు దేవుని సేవించుచు ఆ "వాగ్దానము పొందుదుమని నిరీక్షించుచున్నారు". ఓ రాజా, "యీ నిరీక్షణ" విషయమే యూదులు నామీద నేరము మోపియున్నారు.
దేవుడు మృతులను లేపునను సంగతి నమ్మతగనిదని మీరేల యెంచుచున్నారు?

అపొస్తలుల కార్యములు 26:22-23

అయినను నేను దేవుని వలననైన సహాయము పొంది నేటివరకు నిలిచియుంటిని; క్రీస్తు శ్రమపడి "మృతుల పునరుత్థానము పొందువారిలో మొదటివాడగుటచేత",ఈ ప్రజలకును అన్యజనులకును వెలుగు ప్రచురింపబోవునని ప్రవక్తలును మోషేయు ముందుగా చెప్పినవి కాక మరి ఏమియు చెప్పక, అల్పులకును ఘనులకును సాక్ష్యమిచ్చుచుంటిని.

కొలస్సయులకు 1:18

సంఘము అను శరీరమునకు ఆయనే శిరస్సు; ఆయనకు అన్నిటిలో ప్రాముఖ్యము కలుగు నిమిత్తము, ఆయన "ఆదియైయుండి మృతులలోనుండి లేచుటలో ఆదిసంభూతుడాయెను".

▶ యేసుక్రీస్తు ప్రభువు తిరిగి వచ్చినప్పుడు మృతుల పునరుత్థానం జరుగుతుందని యేసుక్రీస్తు వారు మరియు పౌలు గారు తెలియజేశారు.

1 థెస్సలొనీకయులకు 4:16
ఆర్భాటముతోను, ప్రధానదూత శబ్దముతోను, దేవుని బూరతోను "పరలోకమునుండి ప్రభువు దిగివచ్చును; క్రీస్తునందుండి మృతులైనవారు మొదట లేతురు".

యోహాను 5:28-29
దీనికి ఆశ్చర్యపడకుడి; ఒక కాలమువచ్చుచున్నది; ఆ కాలమున సమాధులలో నున్నవారందరు "ఆయన శబ్దము విని"; మేలు చేసినవారు జీవ పునరుత్థానమునకును కీడు చేసినవారు తీర్పు పునరుత్థానమునకును బయటికి వచ్చెదరు.

1 కొరింథీయులకు 15:23
ప్రతివాడును తన తన వరుసలోనే బ్రదికింపబడును; ప్రథమ ఫలము క్రీస్తు; తరువాత "క్రీస్తు వచ్చినపుడు ఆయనవారు బ్రదికింపబడుదురు".

▶ క్రీస్తునందుడు విశ్వాసులు యేసుక్రీస్తు రాకడ కొరకు కనిపెట్టుకొనియుండుటకు ముఖ్య కారణమును పౌలుగారు వివరిస్తున్నారు.

ఫిలిప్పీయులకు 3:20-21
మన పౌరస్థితి పరలోకమునందున్నది; అక్కడనుండి ప్రభువైన యేసుక్రీస్తు అను రక్షకుని నిమిత్తము కనిపెట్టుకొనియున్నాము. సమస్తమును తనకు లోపరచుకొనజాలిన శక్తినిబట్టి ఆయన "మన దీనశరీరమును" తన "మహిమగల శరీరమునకు" సమరూపము గలదానిగా మార్చును.

▶ పైన తెలిపిన వాక్యముల ప్రకారము యేసుక్రీస్తు యొక్క రాకడ పితరుల యొక్క నిరీక్షణ నెరవేర్చడానికి, విశ్వాసులకు మృతుల పునరుత్థానం ఇవ్వడానికి అని గ్రహించవచ్చును.

# <u>6.రాజ్యస్థాపన మరియు తీర్పు</u>

▶ యేసుక్రీస్తు ప్రభువు పరలోకము నుండి భూమికి తిరిగి వచ్చినప్పుడు
దేవుని రాజ్యమును స్థాపించనైయున్నాడు.

▶ యేసుక్రీస్తు ప్రభువు తన తండ్రియైన దావీదు రాజ్యమును పునఃస్తితి స్థాపన చేసి
యెరూషలేము మొదలుకొని భూదిగంతముల వరకు,
యుగయుగములు ఏలుబడి చేయడానికి తిరిగి రానైయున్నాడు.

లూకా 1:32-33

ఆయన గొప్పవాడై సర్వోన్నతుని కుమారుడనబడును; ప్రభువైన దేవుడు ఆయన
తండ్రియైన "<u>దావీదు సింహాసనమును</u>" ఆయన కిచ్చును.
ఆయన యాకోబు వంశస్థులను <u>యుగయుగములు ఏలును</u>; ఆయన రాజ్యము
అంతములేనిదై యుండునని ఆమెతో చెప్పెను.

▶ ప్రభువైన యేసుక్రీస్తు అనేక ఉపమానముల ద్వారా దేవుని రాజ్యసువార్తను
ప్రకటించారు.ఆ ఉపమానముల సారాంశం గమనించినట్లైతే
యేసుక్రీస్తు వారు దేవుని రాజ్యము సంపాదించుకొని రావడానికి పరలోకము వెళ్ళాలని,
ఆ రాజ్యము సంపాదించుకొని తిరిగి వచ్చినప్పుడు అర్హులైన విశ్వాసులకు
అందులో ప్రవేశం ఉంటుందని తెలియజేశారు.

లూకా 19:12,15-17

రాజ కుమారుడొక రాజ్యము సంపాదించుకొని మరల రావలెనని దూరదేశమునకు
ప్రయాణమై అతడా "<u>రాజ్యము సంపాదించుకొని తిరిగి వచ్చినప్పుడు</u>", ప్రతివాడును
వ్యాపారమువలన ఏమేమి సంపాదించెనో తెలిసికొనుటకై తాను సొమ్మిచ్చిన దాసులను
తనయొద్దకు పిలువుమని ఆజ్ఞాపించెను.మొదటివాడాయన యెదుటికి వచ్చి—అయ్యా,
నీ మినావలన పది మినాలు లభించెనని చెప్పగా అతడు—భళా, మంచి దాసుడా, నీవు
ఈ కొంచెములో నమ్మకముగా ఉంటివి గనుక <u>పది పట్టణములమీద</u> అధికారివై
యుండుమని వానితో చెప్పెను.

► దానియేలు గ్రంథమునందు తెలియజేసిన విధంగా
పరలోకమందున్న దేవుడు ఈ లోక రాజ్యములన్నిటిని తుత్తునియలుగా
విరుగగొట్టి,నిలువచోటు లేకుండా చేసి,నిరంతరం ఉండే దేవుని రాజ్యమును
సర్వభూతలమంతా స్థాపించును.అప్పుడు,పరలోకము నుండి తిరిగి వచ్చిన
ప్రభువైన యేసుక్రీస్తు దేవుని రాజ్యమును భూదిగంతముల వరకు ఏలుబడి చేయును.

దానియేలు 2:44
ఆ రాజుల కాలములలో పరలోకమందున్న దేవుడు ఒక రాజ్యము స్థాపించును.
దానికెన్నటికిని నాశనము కలుగదు,ఆ రాజ్యము దాని పొందినవారికి గాక మరెవరికిని
చెందదు; అది "ముందు చెప్పిన రాజ్యములన్నిటిని పగులగొట్టి నిర్మూలము చేయును"
గాని అది యుగములవరకు నిలుచును.

► యేసుక్రీస్తు ప్రభువు తిరిగి వచ్చిన తర్వాత నీతిననుసరించి భూలోకమునకు
తీర్పుతీర్చబోతున్నాడు.సజీవులకును,మృతులకును ఆయన తీర్పు తీర్చును.

అపొ. కార్యములు 17:31
ఎందుకనగా తాను నియమించిన మనుష్యునిచేత నీతి ననుసరించి భూలోకమునకు
తీర్పుతీర్చ బోయెడి యొక దినమును నిర్ణయించి యున్నాడు. మృతులలోనుండి ఆయనను
లేపినందున దీని నమ్ముటకు అందరికిని ఆధారము కలుగజేసియున్నాడు.
యోహాను సువార్త 5:23,27
తండ్రిని ఘనపరచునట్లుగా అందరును కుమారుని ఘనపరచవలెనని
తీర్పుతీర్చుటకు సర్వాధికారము కుమారునికి అప్పగించియున్నాడు;
మరియు ఆయన మనుష్య కుమారుడు గనుక
తీర్పుతీర్చుటకు (తండ్రి) అధికారము అనుగ్రహించెను.
2 తిమోతికి 4:1
దేవుని యెదుటను సజీవులకును మృతులకును తీర్పు తీర్చు క్రీస్తుయేసు ఎదుటను,
ఆయన ప్రత్యక్షతతోడు ఆయన రాజ్యముతోడు, నేను ఆనబెట్టి చెప్పునదేమనగా

► యేసుక్రీస్తు వారు తిరిగి వచ్చిన తర్వాత వానివాని క్రియల చొప్పున ప్రతివానికి జీతము ఇవ్వబడును.

దేహముతో జరిగించిన వాటి ఫలమును ప్రతివాడును పొందును.

జీతము : నిత్యశిక్ష / నిత్యజీవము

యోహాను సువార్త 5:29

మేలు చేసినవారు జీవ పునరుత్థానమునకును కీడు చేసినవారు
తీర్పు పునరుత్థానమునకును బయటికి వచ్చెదరు.

మత్తయి సువార్త 25:46

వీరు నిత్యశిక్షకును నీతిమంతులు నిత్యజీవమునకును పోవుదురు.

దానియేలు 12:2

మరియు సమాధులలో నిద్రించు అనేకులు మేలుకొనెదరు;
కొందరు నిత్యజీవము అనుభవించుటకును, కొందరు నిందపాలగుటకును
నిత్యముగా హేయులగుటకును మేలుకొందురు.

2 కొరింథీయులకు 5:10

ఎందుకనగా తాను జరిగించిన క్రియలచొప్పున, అవి మంచివైనను సరే, చెడ్డవైనను సరే,
దేహముతో జరిగించిన వాటి ఫలమును ప్రతివాడును పొందునట్లు మనమందరమును
క్రీస్తు న్యాయపీఠము ఎదుట ప్రత్యక్షము కావలయును.

ప్రకటన గ్రంథము 20:12-13

మరియు గొప్పవారేమి కొద్దివారేమి మృతులైనవారందరు ఆ సింహాసనము ఎదుట
నిలువబడియుండుట చూచితిని. అప్పుడు గ్రంథములు విప్పబడెను; మరియు
జీవగ్రంథమును వేరొక గ్రంథము విప్పబడెను; ఆ గ్రంథములయందు వ్రాయబడియున్న
వాటినిబట్టి తమ క్రియలచొప్పున మృతులు తీర్పు పొందిరి.
సముద్రము తనలో ఉన్న మృతులను అప్పగించెను; మరణమును
పాతాళలోకమును వాటి వశముననున్న మృతుల నప్పగించెను; వారిలో
ప్రతివాడు తన క్రియల చొప్పున తీర్పుపొందెను.

# 7.సూచనలు

యేసు క్రీస్తు ప్రభువు పరలోకము నుండి తిరిగి భూమికి రావడానికి ముందుగా (రాకడకు) సూచనలు అనేకములు తెలియజేశారు

తాను ఈ భూమి మీద నుండి పరలోకము కొనిపోబడినది మొదలుకొని యేసు ప్రభువు చెప్పిన రాకడను గూర్చిన సూచనలు వర్తిస్తాయి అని మనము గుర్తుంచుకోవాలి.

సూచనలు లేకుండా అంతము వెంటనే రాదని యేసుక్రీస్తు వారు నొక్కి చెప్పారు. ఆయన వారు మోసపోకుండా,జడియకుండా ఉండడానికి సూచనలు ఎరిగి మెలుకువగా ఉండడానికి ఆయన ఈ సంగతులు చెప్పారు.

ధర్మశాస్త్ర సంబంధమైన హస్తకృతమైన ఆలయము రాతిమీద రాయి ఉండక పడద్రోయబడునని చెప్పుచూ యేసుక్రీస్తు వారు సూచనలు చెప్పుటకు ప్రారంభించారు.

యెరూషలేము యొక్క నాశనమును గూర్చియు, ఇశ్రాయేలీయులు కత్తివాత కూలుటయు, చెరపట్టబడి అన్యజనుల మధ్యకు పోవుటయు, యెరూషలేము అన్యజనులచేత త్రొక్కబడుటయు, యేసుక్రీస్తు రాకడ యొక్క సూచనలుగా తెలియజేశారు.

మత్తయి 24:2

అందుకాయన మీరు ఇవన్నియు చూచుచున్నారు గదా; "<u>రాతిమీద రాయి యొకటియైనను ఇక్కడ నిలిచియుండకుండ పడద్రోయబడునని</u>" మీతో నిశ్చయముగా చెప్పుచున్నానని వారితో అనెను.

లూకా 21:20-24

యెరూషలేము దండ్లచేత చుట్టబడుట మీరు చూచునప్పుడు దాని నాశనము సమీపమైయున్నదని తెలిసికొనుడి. వారు కత్తివాత కూలుదురు; చెరపట్టబడిన వారై సమస్తమైన అన్యజనముల మధ్యకు పోవుదురు; "<u>అన్యజనముల కాలములు సంపూర్ణమగువరకు</u>" యెరూషలేము అన్యజనములచేత త్రొక్కబడును.

▶ యేసుక్రీస్తు ప్రభువు-అంజూరపు చెట్టు అనేది ఇశ్రాయేలీయులకు సూచనగా పోల్చుతూ ఈ ఉపమానమును బట్టి నేర్చుకోవాలని తెలియజేశారు

మత్తయి 24:32-33

"<u>అంజూరపు చెట్టును చూచి</u>" ఒక ఉపమానము నేర్చుకొనుడి. అంజూరపుకొమ్మ లేతదై "<u>చిగిరించునప్పుడు</u>" వసంత కాలము యింక సమీపముగా ఉన్నదని మీకు తెలియును. ఆప్రకారమే మీరీ సంగతులన్నియు జరుగుట చూచు నప్పుడు ఆయన సమీపముననే, ద్వారము దగ్గరనే యున్నాడని తెలిసికొనుడి.

లూకా 13:6-9

మరియు ఆయన వారితో ఈ ఉపమానము చెప్పెను —— ఒక మనుష్యుని ద్రాక్షతోటలో అంజూరపు చెట్టొకటి నాటబడి యుండెను. అతడు దాని పండ్లు వెదక వచ్చి నప్పుడు ఏమియు దొరకలేదు గనుక అతడు—ఇదిగో మూడేండ్లనుండి నేను ఈ అంజూరపు చెట్టున పండ్లు వెదకవచ్చుచున్నాను గాని యేమియు దొరకలేదు; దీనిని నరికివేయుము, దీనివలన ఈ భూమియు ఏల వ్యర్థమై పోవలెనని ద్రాక్షతోట మాలితో చెప్పెను. అయితే వాడు—అయ్యా,నేను దానిచుట్టు త్రవ్వి,యెరువు వేయుమట్టుకు ఈ సంవత్సరము కూడ ఉండనిమ్ము; అది ఫలించిన సరి,లేనియెడల నరికించివేయుమని అతనితో చెప్పెను.

▶ అంజూరపు చెట్టు చిగిరించిన రీతిగా అన్యజనుల మధ్యకు చెదిరిపోయిన ఇశ్రాయేలీయులు తిరిగి చిగురించడము అనగా వారు సమకూర్చబడుతున్నప్పుడు యేసుక్రీస్తు సమీపము గానే ద్వారము దగ్గరనే ఉన్నాడని తెలుసుకోవాలి. దేవుని రాజ్యం సమీపించినది అని తెలుసుకోవాలి.

▶ యేసు ప్రభువు పేరిట అనేకులు వచ్చి, తామే క్రీస్తు అని చెప్పుచు కాలము సమీపించినదని, వారిని వెంబడించాలని మోసగించుదురు.

▶ నిజమైన సువార్తికులు క్రీస్తు నామము ప్రకటించుటవలన ప్రభుత్వాలవలన హింసించబడడము చంపించబడడము ఉంటుంది

# 8.ఆలస్యమెందుకు??

ప్రకటన గ్రంథం ముగింపులో "త్వరగా వచ్చుచున్నానని" "ప్రభువైన యేసూ త్వరగా రమ్ము" అని
వ్రాయబడుట చూసి సర్వసాధారణంగా కలిగే అభిప్రాయం "రాకడ వెంటనే జరుగుతుంది" అని
ప్రకటన:3:11, ప్రకటన:22:7
-ప్రభువైన యేసు తన రాకడను గూర్చి అనేక సందర్భాలలో ఉపమానములలో తెలియజేయుట
మనం గమనించవచ్చు.ఆ విషయాలన్నీ ఇప్పుడు కూలంకషంగా ఆలోచన చేద్దాం
మత్తయి:24:3 లో
శిష్యులు నీ రాకడకు ఈ యుగ సమాప్తికి సూచనలు ఏమిటి? అని అడిగిన సందర్భంలో
ప్రభువు అనేక సూచనలు తెలియజేయుట జరిగింది. అందులో మొదటిది యెరుషలేము పతనం గూర్చి-
దేవాలయము రాతి మీద రాయి నిలవకుండా కూల్చివేయబడును అని అలాగే యూదయలో ఉన్నవారు
కొండలకు పారిపోవడం గూర్చి తెలియజేస్తూ ఇది ప్రారంభము అంటున్నాడు.
వీటితోపాటు యూదులు నలుదిశలా చెదరగొట్టబడుట, అలాగే వారి పున:రాగమనం యుద్ధములు,
కరువులు, భూకంపములు,అబద్ధపు క్రీస్తులు,అబద్ధపు ప్రవక్తల యొక్క మోస కార్యములు,
ఇవన్నీ సంభవిస్తాయి. కానీ అంతము వెంటనే రాదు. ఇవన్నీయు జరుగునప్పుడు ఆయన
సమీపంగా ఉన్నాడని తెలుసుకొనుడి అని శిష్యులకు సెలవిచ్చెను. (మత్తయి 24:1-36)
అయితే ఆ గడియ ఆ దినము కేవలము తండ్రి మాత్రమే యెరిగి యున్నాడు అని తెలియజేశాడు. కానీ,
ప్రభువు మాటలలో ఒక కీలకమైన ప్రస్తావనను మనం గమనించవచ్చు అవేమిటో ఇప్పుడు చూద్దాం
మత్తయి 24:42-43-44 వచనాలలో
- ఏ దినమున వచ్చినో తెలియదు
- దొంగ ఏ జామున వచ్చునో తెలియదు
- మీరు అనుకొనని గడియ
అలాగే, మత్తయి 24:45-50 లో ఆలస్యము గూర్చి, అలాగే కనిపెట్టని గడియ/దినములో
ఉండబోవుతుందని తెలియజేశాడు.
మత్తయి 25:1-13 ముఖ్యంగా 5వ వచనములో ఆలస్యము చేసిన పెండ్లి కుమారుడు గూర్చి ప్రభువు
ఉపమాన రీతిగా చెప్పడం మనం గమనించాలి.
మత్తయి 25:14-30 ఇక్కడ కూడా ఆ దాసుల యజమానుడు బహుకాలమైన తరువాత అని
ఈ ఉపమానంలో కూడా తెలియజేయటం మనం చూడవచ్చు.
ఇదే ఉపమానాన్ని లూకా 19:11-27 వచనములలో చూడగలం. ఇక్కడ దూరదేశం వెళ్లిన
రాజకుమారుడు రాజ్యం సంపాదించుకొని, తిరిగి రావాలని వెళ్ళినట్టు చూడగలము ఇక్కడ
రాజకుమారుడు-యేసుక్రీస్తు
దూరదేశము- పరలోకం
వెళ్ళిన ఉద్దేశం?-రాజ్యము సంపాదించుకొని రావాలని
ఎప్పుడు తిరిగి వస్తాడు?- బహుకాలమైన తరువాత ఆ రాజ్యము సంపాదించుకొని తిరిగి వస్తాడు.
లూకా 19:15, మత్తయి 25:19.

పరలోకమునకు వెళ్లిన ప్రభువు తిరిగి రావడము అంటూ జరిగితే తన రాజ్యముతోనే
తిరిగి రావాలి అని మనకు ఈ లేఖనాలను బట్టి అర్ధమవుతుంది.
మత్తయి 16;28, లూకా 21:27,28,31
అయితే శిష్యులు ప్రభువు పునరుత్థానం జరిగిన తరువాత ఆయన వారితో ఉండిన 40 దినములలో నీ రాకడ నీ రాజ్యం ఎప్పుడు అని అడిగినప్పుడు ప్రభువు ఈ విధంగా సెలవిచ్చాడు.
కాలములు సమయములు తండ్రి స్వాధీనంలో ఉన్నాయి వాటిని తెలుసుకొనుట మీ పని కాదు కాబట్టి తండ్రి మాత్రమే యెరిగిన ఆ దినము, ఆ గడియ, రాజ్యమును అనుగ్రహించు ఆ రోజు ఎప్పుడు వస్తుందో ఎవరికీ తెలియదు. కానీ ఒక్కటి మాత్రం బలంగా అర్థమవుతుంది.
అదే "ఆలస్యం"

❓ ఎందుకు ఆలస్యం? దీనికి అపోస్తలుడైన పేతురు గారు తన పత్రికలలో ఈ విధంగా తెలియజేస్తున్నాడు 2పేతురు 3:8-13 వచనములలో
- అందరూ మారుమనస్సు పొందాలని కోరుచూ దీర్ఘశాంతం వహించడం గూర్చి రాస్తున్నాడు.
➤ పైగా ఆలస్యము గూర్చి అనేకులు పొరబడుటను పేతురు గారు ఎలా తిప్పికొట్టారంటే
- ప్రభువు దృష్టికి ఒకదినము -1000 సం||లు, 1000 స||లు 1 దినము అని వారి ఉద్దేశాన్ని దేవుని దృష్టికోణంలో వివరించుట చూడగలము .
-
➤ 2వ కారణం - శత్రువులు పాదపీఠం చేయబడుట
దానియేలు 2: 31-44 లో చెప్పబడిన విధముగా
లోక రాజ్యములను పడద్రోసి వాటిని పాదపీఠముగా చేయువరకు పరలోకం వెళ్లిన యేసుప్రభువు వేచి ఉండాల్సిందే
హెబ్రీ 1:13,హెబ్రీ 10:13, అపో||కా 2:35, మార్కు 12:36
ఈ లేఖనాలన్నీ పరలోకంలో ఉన్న ప్రభువు శత్రువు పాదపీఠం అయ్యే సమయం కొరకు కనిపెట్టుకొనియున్నట్లు తెలుస్తుంది .
కాబట్టి ప్రభువు తిరిగి రావడం అనేది తిరుగులేని సత్యం.
అయితే దాని వెనుక గల ఆలస్యమును అర్థం చేసుకొని - సకల జనులకు సువార్త అందించడం
-నమ్మినవారు - బుద్ధిగల కన్యకలవలె మెలకువగా ఉండడం
-మారుమనస్సు పొంది ప్రభువునకు ఇష్టులుగా బ్రతకగలిగితే
అలాగే ఆలస్యమును బట్టి సమయమును దుర్వినియోగం చేయకుండా,తగిన వేళ ఆహారం పెట్టు నమ్మకమైన దాసుడివలె ఉంటూ పవిత్రతలో, భక్తిలో,అభివృద్ధి పొందాలి.
ఈ క్రమంలో ఎదురయ్యే శోధనలు,ఐహిక విచారములు, ధనవ్యామోహములు వాటి ప్రభావం మన మీద పడకుండా మెలుకువతో ప్రభువు రాకడ కొరకు నిలిచియుండాలి.
2పేతురు 3:12-14, లూకా 21:34-36

# <u>9.అపార్థాలు</u>

ప్రభువు రాకడను గూర్చి క్రైస్తవ్యంలో ఇప్పటికీ అనేకమైన అపార్థాలు చోటుచేసుకున్నాయి. వాటిలో ప్రధానంగా కనిపించేవి,

1. భూమి మరియు మిగిలిన సృష్టి లయమైపోతుందనే భావన.
2. పరలోకం వెళ్ళిపోతామనే భావన.
3. ప్రభువు తిరిగి వచ్చేది మధ్యాకాశంలోకి మాత్రమే.
4. పాత నిబంధనలో దేవుడు విధించిన తీర్పులలో దేవుని దినము ఎలాగో ప్రభువు రాకడ దినము కూడా అలానే అనే భావన.
5. ప్రభువు పాలన అంతం అవుతుంది అనే భావన.

ఇంకా ఏడేళ్ల విందు, ఊహాజనిత లెక్కలు (ప్రభువు రాకడ సమయం గూర్చి) అనేకం ఉన్నాయి వీటిని సరైన రీతిలో గ్రహించుట కొరకు ఈ ప్రయత్నం చేస్తున్నాము.

1) సృష్టి నాశనం జరుగుతుందా? భూమి అంతమవుతుందా?

ఈ ప్రశ్నకు దాదాపు క్రైస్తవ్యంలో అంతా అవుననే జవాబు చెబుతారు. దానికి కారణం కూడా లేకపోలేదు 2పేతురు:3:8-12 వచనాలలో చెప్పబడినట్లు పంచభూతములు, భూమి దాని మీది కృత్యములు కాలిపోతాయి అని వ్రాయబడి ఉండటమే ఇందుకు గల కారణం.అయితే ఇక్కడ చెప్పబడిన భాషా విధానం అనేది <u>అలంకార రూపంలో</u> లోక <u>రాజ్యాలను</u> వాటి సంబంధిత <u>అధికారములను</u> సూచించేదిగా గ్రహించుట సరైనదిగా కనిపిస్తుంది.

➤ అవగాహన కొరకు కొన్ని సంగతులను ఆలోచన చేద్దాం.

- బబులోను రాజ్యమును కూలద్రోయుట గూర్చి వ్రాయబడిన భాషా శైలిని చూస్తే యెషయా:13,14 అధ్యాయాలలో (13:6-10) వచనాలలో ఆకాశ నక్షత్రాలు,నక్షత్రపు రాశులు, సూర్యుడు, చంద్రుడు-<u>"వెలుగునీయవు, చీకటికమ్మును"</u> వంటి అలంకారిక భాషను వాడుట మనం చూడవచ్చు.
- నీనెవేకు విధించిన తీర్పును గూర్చి- నహూము: 1,2,3 అధ్యాయాలు ముఖ్యంగా 1:5 లో పర్వతాలు కంపించుట , కొండలు కరిగిపోవుట, భూమి కంపించును వంటి అలంకార పదప్రయోగం గమనించవచ్చు.
- ఈ విధమైన భాషా ప్రయోగం ఆ రాజ్యమును క్రిందికి పడద్రోయుటను సూచిస్తుందే తప్ప అక్షరార్థముగా భూమి కంపిస్తుంది అని కానీ, నక్షత్ర రాశులు నేల మీద పడతాయి అని కానీ, లేదా సూర్యుని చీకటి కమ్మును అని కానీ-దాని భావం కాదు.
- ఇటువంటి పద ప్రయోగమే మనకు యూదులకు విధించబోయే తీర్పును గూర్చి యోవేలు:1:15,2:1-10, జెఫన్యా:1:2-5 వచనాలలో కనిపిస్తుంది.

- అలాగే లోక రాజ్యాలను అన్నిటిని తీసివేసి ప్రభువునకు రాజ్యము ఇచ్చు
ఆ రాకడ సమయం గూర్చి కూడా ఇలాగే వ్రాయబడింది.
ఉదాహరణకు: హగ్గయి:2:20-22 మత్తయి: 24:28-31
వచనాలలో ప్రభువు కూడా వాటిని తెలియజేయుట అనేది ఈ లోక రాజ్యాలను తీసివేయుట
గూర్చే తప్ప ఈ సృష్టి యొక్క "అక్షరార్ధమైన నాశనం కానే కాదు"

➤ముఖ్యంగా భూమి మీద దేవుని చిత్తం నెరవేరాలని
మత్తయి: 6:10

➤భూమి అంతయు యెహోవా మహిమతో నిండి ఉండును.
సంఖ్యాకాండము: 14:21, కీర్తనలు: 72:19

➤నీతిమంతులు/విశ్వాసులు/ పునరుత్థానులైన వారితో ఈ భూమి నిండి ఉండాలి.
కీర్తనలు: 37:9,11,22,29,34

➤పైగా ప్రభువు తిరిగి రావలసినది కూడా భూలోకమునకే అని- హెబ్రీయులకు:1:6
లేఖనాలు తెలియజేస్తూ ఉండగా ఈ సృష్టి /భూమి నాశనం అవుతుందని అభిప్రాయం
ఏమాత్రం సరైనది కాదు.

- సృష్టి నాశనం అవుతుందనే భావన ఉండుట వలననే కీర్తనలు: 89:35-36 లో రాయబడిన
మాటలను కేవలం సూర్యుడు ఉన్నంతవరకే, కేవలం చంద్రుడు ఉన్నంతవరకే,అనే ప్రసంగాలు
తరచూ వినిపిస్తున్నాయి. కానీ,సూర్యచంద్రులు నిత్యము ఉంటాయి.ఆయన పరిపాలన కూడా
నిత్యము ఉంటుంది అనే భావనలో (కీర్తనలు:89:35(B),89:29, లూకా: 1:33)
లేఖనాలు తెలియజేస్తున్నాయి.

సృష్టి నాశనం అవుతుంది,భూమి ఇక ఉండదు అనే అభిప్రాయం వలననే మనమంతా
ఇక పరలోకం వెళతాము అని భావిస్తున్నారు.కానీ,ఈ భూమి దేవుని చిత్తమును
నెరవేర్చేదిగా దేవుని ప్రజలతో నిండి ఉండునట్లుగా ఏదేనువలె దీనిని చేస్తాడు అని లేఖనాలు
సూచిస్తున్నాయి.
కీర్తనలు:72:19 యెషయా:65:17-25, మత్తయి:19:28(పునఃస్థితిస్థాపన)
సాత్వికులు ధన్యులు వారు భూలోకమును స్వతంత్రించుకొందురు అను వాగ్దానమును దేవుడు
తప్పకుండా తన వారి కొరకు నెరవేరుస్తాడు.

➤దేవుడు మానవులకు సిద్ధపరచి, స్థిరపరచినది నివాసయోగ్యముగా ఉండుటకు
నిర్ణయించినది భూమినే.
యెషయా: 45:18, కీర్తనలు: 104:5, కీర్తనలు: 115:16
వచనాలు చదివి గ్రహించవచ్చు.

- దేవుడు మానవులకు పరలోకం ఏర్పాటు చేసినట్లు ఎటువంటి ఆధారాలు గానీ,వాగ్దానాలు కానీ లేవు.కావున,దేవుడు నూతనమైన స్థితిలో ఈ భూమి మీద నివసించుటకు తగిన ఏర్పాట్లు చేయగలడు అని నమ్ముటయే నీతి.

పైగా పేతురు గారి రెండవ పత్రికలో "క్రొత్త ఆకాశము క్రొత్త భూమి" - నీతి నివసించునట్టి ఆ స్థితిని కలిగిన దేవుని రాజ్యమును గూర్చి వ్రాయబడిందే తప్ప ఇప్పుడున్న ఈ సృష్టి/భూమి నాశనం కొరకు కాదని పై వివరణ పరిశీలించి మనం గ్రహించవచ్చును.

## వెస్పాసియన్/ టైటస్ యెరూషలేము మీదికి రావడమే ప్రభువు రాకడా?

-దేవుడు ఆయా రాజ్యములకు తీర్పులు విధించినట్లే-అంటే బబులోనుకు తీర్పు విధించుటకు-పారసీకులను,మాదీయుడగు దర్యావేషను ప్రేరేపించినట్లే ప్రభువు రాకడ అంటే కూడా ప్రభువే ప్రత్యక్షముగా వచ్చే అవసరం లేదు అని అనేకులు(గతికవాద సిద్ధాంతం నమ్మేవారు)ఉన్నారు.

యెరూషలేము నాశనమే ప్రభువు రాకడ అవుతుందా??

యూదా ప్రజలు చేసిన తప్పిదమును బట్టి యూదా ప్రజలకు,దేవాలయమునకు కలుగబోవు శ్రమలను గూర్చి ప్రభువు ముందుగానే ప్రవచించాడు.

లూకా-19:41-44

ఆ పట్టణానికి కలుగబోవు శ్రమను చూసి ఏడ్చాడు యేసుప్రభువు.

లూకా:21:20-23

వెస్పాసియన్/టైటస్ ద్వారా యూదా మీదికి రాబోవు విపత్తు మరియు దేవాలయము రాతి మీద రాయి నిలువకుండా పడద్రోయబడు సమయం మత్తయి-24:1-2 గూర్చిన ప్రవచనాలు "క్రీ.శ-70లో నెరవేరినాయి"."ఆ తరము" మీదికి రాబోవు శ్రమలు కూడా ప్రస్తావించబడ్డాయి.

(మత్తయి-23:30-39 మత్తయి-24:15-20)

వీటి నెరవేర్పు టైటస్ మరియు వెస్పాసియన్ ద్వారా జెలోతీయుల యొక్క తిరుగుబాటు వలన క్రీ.శ-70లో వారికి సంభవించాయి.

➤ ఈ నెరవేర్పునే అనేకులు క్రీస్తు రాకడ అని భ్రమపడుతున్నారు.

- -ఆయన రాకడకు సంభవించిన సూచనలలో "యెరూషలేము నాశనము" అనేది మొదటిది మాత్రమే.

మత్తయి:24:8 ఇది వేదనలకు ప్రారంభము అని ప్రభువు తెలియజేయుట మనం చూడవచ్చు. వాస్తవానికి ప్రభువు రాకడ అనేది అనేక అంశాలతో ముడిపడి ఉంది.

1) ఆయన రాజ్యం 2) మృతుల పునరుద్దానం 3) ప్రపంచ పున:స్థితి స్థాపన వంటి ప్రాముఖ్యమైన అంశాలన్నీ ఇందులో భాగమై ఉన్నాయి.

# <u>విశ్రాంతి కాలములు</u>

- - కావున ప్రభువు మాటలను బట్టి ఆయన తిరిగి వచ్చేది ఆయన రాజ్యముతోనే లూకా:19:15, 2తిమోతి4:1,18
- - ప్రభువు మాటను బట్టి ఆయన వారు మృతులలో నుండి లేచేది కూడా అప్పుడే (ప్రభువు లేపబడినట్టుగానే) 1కొరింథీ:15:23, 2కొరింథీ4:14-18
- అపోస్తులుల బోధను బట్టి, ప్రభువు తిరిగి వస్తేనే ప్రపంచ పునస్థితి స్థాపన మరియు విశ్రాంతికాలములు వస్తాయి.
- -ఒకవేళ ప్రభువు రాకడ జరిగిఉంటే కడపటి శత్రువైన మరణం ఇక ఉండకూడదు. 1కొరింథీ:15:26
- - ఇవేవీ కూడా క్రీ.శ-70లో సంభవింపలేదు. పైగా లోక రాజ్యములు సైతం ఇంకను నిలిచి ఉండుట మనము చూడగలుగుతున్నాము.
- - ప్రభువు రాకడ ఒకవేళ జరిగి ఉంటే తన వారు అనగా మృతులలో నుండి ప్రభువువలె లేపబడిన వారు ఎక్కడున్నారు? వారు పొందిన స్వాస్థ్యమేది?
- - ఇవన్నీ కూడా ప్రశ్నార్ధకంగానే మిగిలిపోతాయి. క్రీ.శ-70లో సంభవించిన ఘటనలలో అన్నీ కూడా యెరూషలేము వరకే పరిమితం,పైగా అది ఆరంభ సూచన మాత్రమే అని గ్రహించుకొనుట ఎంతో మేలు.

# 10.ముగింపు.

ప్రభు రాకడలో కలిగే ప్రయోజనాలను బైబిల్ గ్రంథం నుండి చూడగలిగితే లేదా గ్రహించగలిగితే ప్రభువు రాకడ జరిగింది అనేవారుగాని ప్రభువు రాకడ జరుగుతుందో లేదో అని సందేహించే వారికి ఈ సమాచారము వారి అవిశ్వాసాన్ని విడిచి విశ్వాసాన్ని సంపాదించుకొనుటకు దోహదపడుతుంది.

★ ప్రభువు రాకడతో జరుగు ముఖ్య సంఘటనలు ★

1. మొదటి పునరుత్థానమునకు అర్హులైనవారు ప్రభువుతో రావడం.
ప్రకటన గ్రంథం 20:6
ఈ మొదటి పునరుత్థానములో పాలుగలవారు ధన్యులును పరిశుద్ధులునై యుందురు. ఇట్టివారిమీద రెండవ మరణమునకు అధికారములేదు; వీరు దేవునికిని క్రీస్తుకును యాజకులై క్రీస్తుతోకూడ వెయ్యి సంవత్సరములు రాజ్యము చేయుదురు.
1థెస్సలొనికయులకు 4:14
యేసు మృతి పొంది తిరిగి లేచెనని మనము నమ్మినయెడల,అదే ప్రకారము యేసునందు నిద్రించినవారిని దేవుడాయనతో కూడ వెంటబెట్టుకొని వచ్చును.

2. మృతులైన వారందరి సమాధులు తెరవబడి సమాధులలో నుండి బయటకు రావడం
యోహాను 5:28-29
దీనికి ఆశ్చర్యపడకుడి; ఒక కాలము వచ్చుచున్నది; ఆ కాలమున సమాధులలో నున్నవారందరు ఆయన శబ్దము విని, మేలు చేసినవారు జీవ పునరుత్థానమునకును కీడు చేసినవారు తీర్పు పునరుత్థానమునకును బయటికి వచ్చెదరు.

3. బ్రతికి ఉన్న విశ్వాసుల క్షయమయ్యే దేహాలు అక్షయమైన దేహాలుగా రెప్పపాటులో మార్పుపొందుట.
1కోరింథీయులకు 15:51,53
ఇదిగో మీకు ఒక మర్మము తెలుపుచున్నాను; మన మందరము నిద్రించము గాని నిమిషములో, ఒక రెప్పపాటున, కడబూర మ్రోగగానే మనమందరము మార్పుపొందుదుము.క్షయమైన యీ శరీరము అక్షయతను ధరించుకొనవలసియున్నది; మర్త్యమైన యీ శరీరము అమర్త్యతను ధరించు కొనవలసియున్నది.

4. ప్రతి నేత్రము ఆయనను చూడడం ఆయనను పొడిచినవారు ఆయనను చూడటం.
ప్రకటన గ్రంథం 1:7
ఇదిగో ఆయన మేఘా రూఢుడై వచ్చుచున్నాడు; ప్రతి నేత్రము ఆయనను చూచును, ఆయనను పొడిచినవారును చూచెదరు; భూజనులందరు ఆయనను చూచి రొమ్ము కొట్టుకొందురు; అవును ఆమేన్.

5. అంత్యతీర్పు జరగడం-విశ్వాసులును,అవిశ్వాసులును వేరుచేయుట.
మత్తయి 25:32
అప్పుడు సమస్త జనములు ఆయనయెదుట పోగు చేయబడుదురు; గొల్లవాడు మేకలలోనుండి గొఱ్ఱెలను వేరుపరచునట్లు ఆయన వారిని వేరుపరచి

6. విశ్వాసులకు నిత్యజీవము ఇవ్వడం.
దానియేలు 12:2
మరియు సమాధులలో నిద్రించు అనేకులు మేలుకొనెదరు; కొందరు నిత్యజీవము అనుభవించుటకును, కొందరు నిందపాలగుటకును నిత్యముగా హేయులగుటకును మేలుకొందురు.
కొలస్సీయులకు 3:3,4
ఏలయనగా మీరు మృతిపొందితిరి, మీ జీవము క్రీస్తుతో కూడ దేవునియందు దాచబడియున్నది.మనకు జీవమైయున్న క్రీస్తు ప్రత్యక్షమైనప్పుడు మీరును ఆయనతో కూడ మహిమయందు ప్రత్యక్షపరచబడుదురు.

7. సువార్తకు లోబడని వారు నిత్యనాశనం కావడము.
2థెస్సలోనీకయులకు 1:10
ఆయన సముఖము నుండియు, ఆయన ప్రభావమందలి మహిమనుండియు పారదోలబడి, నిత్యనాశనమను దండన పొందుదురు.

8. సముద్రము నీటితో నిండియున్నట్లు భూమి దేవుని మహిమతో నిండి ఉండడం.
యెషయా 11:9
నా పరిశుద్ధ పర్వతమందంతటను ఏ మృగమును హాని చేయదు నాశనముచేయదు సముద్రము జలముతో నిండియున్నట్టు లోకము యెహోవానుగూర్చిన జ్ఞానముతో నిండి యుండును.

9. భూమి ఏదేను తోటవలె మార్పు చెందడం.
యెషయా 51:3
యెహోవా సీయోనును ఆదరించుచున్నాడు దాని పాడైన స్థలములన్నిటిని ఆదరించి దాని అరణ్యస్థలములను ఏదెనువలె చేయుచున్నాడు దాని యెడారి భూములు యెహోవా తోటవలెనగునట్లు చేయుచున్నాడు ఆనంద సంతోషములును కృతజ్ఞతాస్తుతియు సంగీతగానమును దానిలో వినబడును.

10. దేవుని నివాసం మనుషులతో ఉండడం.
ప్రకటన గ్రంథం 21:3
అప్పుడు ఇదిగో దేవుని నివాసము మనుష్యులతో కూడ ఉన్నది, ఆయన వారితో కాపుర ముండును, వారాయన ప్రజలైయుందురు, దేవుడు తానే వారి దేవుడైయుండి వారికి తోడైయుండును.

11. దేవుని చిత్తం భూమిమీద నెరవేరడం.
మత్తయి 6:10
నీ రాజ్యము వచ్చుగాక, నీ చిత్తము పరలోకమందు నెరవేరుచున్నట్లు భూమియందును నెరవేరును.
హెబ్రీయులకు 2:5,8
మనము మాటలాడుచున్న ఆ రాబోవు లోకమును ఆయన దూతలకు లోపరచలేదు. ఆయన సమస్తమును లోపరచినప్పుడు వానికి లోపరచకుండ దేనిని విడిచిపెట్టలేదు. ప్రస్తుతమందు మనము సమస్తమును వానికిలోపరచబడుట ఇంకను చూడలేదు
1యోహాను 3:2
ప్రియులారా,యిప్పుడు మనము దేవుని పిల్లలమైయున్నాము. మనమిక ఏమవుదుమో అది ఇంక ప్రత్యక్షపరచబడలేదు గాని ఆయన ప్రత్యక్షమైనప్పుడు ఆయన యున్నట్లుగానే ఆయనను చూతుము గనుక ఆయనను పోలియుందుమని యెరుగుదుము.
1థెస్సలొనికయులకు 4:17
ఆ మీదట సజీవులమై నిలిచియుండు మనము సదాకాలము ప్రభువుతో కూడ ఉందుము.

# మా చిరునామాలు:-

దర్గా దగ్గర,
సుభాష్ చంద్రబోస్ నగర్,
న్యూ హాఫీజ్ పేట్, హైదరాబాద్.

81422 45332
79818 71811
90000 20107

యన్. ఆర్. పేట,
క్రొత్త బస్ స్టాండ్ వద్ద,
ఏలూరు.

96180 26296
83091 68329

తుమరాడ, బలిజిపేట,
విజయనగరం,
&
వైజాగ్ స్టీల్ సిటీ.

95339 93471
98485 57705
91214 53808

#3,
అంజగమ్
అమ్మెయార్ నగర్, 10 వ వీధి,
పెరుంగుడి, చెన్నై.

90927 74471
91820 35239

Write us on: thewayoflife1335@gmail.com